మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 4 జూన్ 2024 | పేజీలు 8

# టిక్..టిక్..టిక్

- జాతకాల వేళాయె
- నేతలు కార్యకర్తల్లో టెన్షన్
- ఓటర్లలో ఆసక్తి
- ఎంపి ఎన్నికల్లోనూ అదే పునరావృతమా?



**ప్రభావితాంశాలు..** ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో స్థానిక స్థానికేతర అంశం తెరపైకి మరోసారి వచ్చింది. ఇందులో బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ పక్కాలోకల్‌గా చెప్పుకోవచ్చు. ఇక తనదీ అలంపూర్ ,తాను చదివింది నల్లమల నేనూ లోకల్ అని బిఆర్ఎస్ అభ్యర్థి చెప్పినప్పటికి నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను స్థానికుడుగా ప్రజలు ఏమేరకు నమ్మారన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లురవి పక్కా నాన్‌లోకల్ ఐతే తనకు నాలుగు దశాబ్దాలుగా నియోజకవర్గంతో సంబందాలున్నాయని తాను లోక్‌అంటూ క్లైం చేసుకునే యత్నం చేశారు. దీంతోపాటు ఎస్సీలలో ఉపకులాలయిన మాదిగ మాల వర్గాల మధ్య వార్‌నడిచింది.ఇందులో మల్లు రవి మాల ఉపకులానికి చెందిన వాడు కాగా బిజెపి బిఆర్ఎస్‌అభ్యర్తులిద్దరూ మాదిగ సమాజిక వర్గానికి చెందిన వారే. ఈ నియోజకవర్గంలో మాదిగ ఉపకులానికి మిగతా 2లో

**రెం**డు నెలలుగా ఎంపి ఎన్నికల పోరులో అలసి సొలసిన నేతలు ఆయా పార్టీల కార్యకర్తలు పోలింగ్ తర్వాత దాదాపు 20రోజులకు పైగా సెదతీరారు. చేసేదంతా చేశాం అంటూ నేతలు, కష్ట పడ్డాం ఇంతకన్నా ఏంచేయగలమంటూ క్యాడర్, ఓటేశాం ఫలితాలదాకా వేచి ఉండటం తప్ప ఏంచేయగలం అంటూ ఓటర్లు ఉత్కంఠగా ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. మరికొన్ని గంటల్లో నేతల జాతకాలు బయటపడే తరుణంరాగానే ఇంతకాలం ప్రశాంతంగా ఉన్న నేతలు క్యాడర్ ఓటర్లలో ఫలితాలపై ఆసక్తి పెరిగిపోయింది. క్షణక్షణం అంటూ పొడిచే పొద్దువైపు తిరిగే గడియారపు అంకెలవైపు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎస్సీ నియోజకవర్గం నుండి మొత్తం 19మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నా ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపిల మధ్య ఉందన్న విషయం బహిరంగ రహస్యం అయితే ఆముగ్గురిలో విన్నర్ ఎవరు రన్నర్ ఎవరు అన్నది మరికొన్నిగంటల్లో తేలనుంది.

*- నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మేజర్‌న్యూస్*

# కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

## కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** నేడు పాలమూరు యూనివర్సిటీ లో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహిం చేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని రిటర్నింగ్ అధికారి,మహబూబ్ జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ వెల్లడించారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో పాలమూరు యూనివర్సిటీ లో కౌంటింగ్ కు సంబంధించిన ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ పరిశీలించారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన మిగతా 2లో






# వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ రూటే వేరు

- ఓపి లేకుండానే.. వక్ఫ్ ఖాతాలోకి
- నోటీసులు ఇవ్వకుండానే నిషేధిత భూముల జాబితాలోకి
- ఏడేళ్లుగా కొనసాగుతున్న ఇన్చార్జి అధికారి



పట్టాదారు పొలంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ సూచిక బోర్డు

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రూటే వేరు.. ఇనాం భూమి కనిపిస్తే చాలు వక్ఫ్ బోర్డు ఆస్తిగా బోర్డు పెట్టేసారు. ఏ రకమైన ఇనాం భూమి, ఎలా సంక్రమించింది అనే కనీస విచారణ కూడా చేయరు.. నోటీసులు ఇవ్వరు. నేరుగా నిషేధిత భూముల జాబితాలోకి వేసేస్తారు. ఇదేమని ప్రశ్నించిన వారికి.. మా విధులకు ఆటంకం కలిగిస్తున్నావని కేసులు నమోదు చేస్తా అని భయపెడతారని బాధితులు వాపోతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా లో గత ఏడేళ్లుగా సిరాజ్ పాషా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఇక్కడ వక్ఫబోర్డు ఇన్స్పెక్టర్ గా పనిచేయిన అబ్దుల్ హై మృతి చెందడంతో 2017లో ఆయన స్థానంలో సిరాజ్ పాషా ఇంచార్జి బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి నేటి వరకు వక్ఫ్ బోర్డు సమస్యలకు సంబంధించి సమస్యలు పరిష్కరించకపోగా.. కొత్త సమస్యలు సృష్టిస్తూ తలనొప్పిగా మారాడని బాధితులు వాపోతున్నారు. జిల్లాలో పట్టా భూములకు సైతం వక్ఫ్ భూములు అంటూ.. నిషేధిత జాబితాలో వేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఓఆర్సీ ఉండి.. ప్రభుత్వం భూ సేకరణ చేసిన హౌసింగ్ బోర్డు సర్వే 682, మిగతా 2లో



కబ్జాకు గురైన దర్గా స్థలం



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు (ఫైల్)

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ

# దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం

- జెండా ఆవిష్కరణ చేసినా మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి
- ముఖ్యఅతిథిగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి






**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నారాయణపేట జిల్లా సింగారం చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్భమిది. ఆత్మగౌరవం కోసం పోరాడి గెలుచుకున్న తెలంగాణా ఒక చరిత్ర, మిగతా 2లో

## కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)



కౌంటింగ్ కేంద్రాలను పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి అధికారుల ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. పలు అంశాలపై సూచనలు సలహాలు అందజేశారు. సీసీ కెమెరాలు, బారికేడ్స్, పలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. కౌంటింగ్ హాల్లోకి గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తామని నేను స్పష్టం చేశారు. ఇతరులను ఎవరిని అనుమతించవద్దని పేర్కొన్నారు కౌంటింగ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఓట్లను లెక్కించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమల్లో నుంచి కౌంటింగ్ హాల్లోకి ఈవిఎంలను జాగ్రత్తగా తరలించాలని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌంటింగ్ సాఫీగా సాగేలా సిబ్బంది ప్రత్యేక కృషి చేయాలని తెలిపారు. అనంతరం మీడియా సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ మట్టి బిడ్డనైన నాకు గర్వంగా ఉంది, దశాబ్ది కాలంలో మనం భాషని, యాసని, రాతని గౌరవించుకున్నాము. అంటే కేవలం తెలంగాణ వచ్చాకే సాధ్యం అయ్యింది, దశాబ్ది కాలంలో సాహిత్యపరంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాకే మన ప్రాంత కవులకు గుర్తింపు వచ్చింది, వంద సంవత్సరాల అభివృద్ధి దశాబ్ది కాలంలోనే జరిగింది, రైతులు సంతోషంగా రాష్ట్రం వచ్చాకే ఉన్నారు, అనేక ఆవిష్కరణలు జరిగాయి, అవన్నీ కళ్ళముందే కనిపిస్తున్నాయి. అదే స్ఫూర్తి, అదే సంకల్పం ఇకముందు ఉండాలని తెలంగాణ దేశానికి దిక్సూచిగా కొనసాగాలని ప్రతి ఒక్కరికి తెలంగాణ దశాబ్ది ఉత్సావ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా %దీ=హా% పార్టీ అధ్యక్షులు గౌరవ యస్.రాజేందర్ రెడ్డి, ముఖ్య అతిథిగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, జిల్లా, మండల ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ కమిటి మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి : తపస్ డిమాండ్



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం ఇటీవల విడుదలచేసిన 11143 ప్రొసీడింగ్స్ ప్రకారము భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు 6,7 తరగతుల గణితము భోదించవలెనని ఇవ్వడం జరిగింది.తపస్ సంఘం సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు .ఇది విద్యాహక్కుచట్టమునకు విరుద్ధము. రాష్ట్రప్రభుత్వము భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను చిన్నచూపు చూడడం సరికాదు. వీరు 6,7 గణితంతోపాటు 8,9,10 భౌతికశాస్త్రము భోదించవలసివుంటుంది. గణిత వుపాధ్యాయులు మాత్రము 8,9,10 గణితము మాత్రమే భోదించవలసి ఉంటుంది.ఇది ఏవిధంగాను సమంజసంకాదు. ప్రభుత్వం సరియైన నిర్ణయాన్ని తీసుకొని భౌతిక రసానశాస్త్ర ఉపాధ్యాయులను భౌతికరసానశాస్త్ర భోదనకే పరిమితంచేయాలని భౌతికరసానశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరమ్ మహబూబ్నగర్ శాఖ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు.

## వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్ రూటే వేరు

(మొదటిపేజీ తరువాయి)

ఐడిఎస్ఎంటి సర్వే నెం.773, 774, 775 లో ప్లాట్లు చేసి విక్రయించిన స్థలాన్ని సైతం వక్ఫ్ భూమి జాబితాలో చేర్చారు. కోట్లాది రూపాయలు విలువ చేసే, వక్ఫ్ బోర్డుకు చెందిన దర్గా సర్వే నెం. 776, 1014, 1085 అలాగే మసీదు సర్వే నెం.897, 899 అదేవిధంగా గ్రామ కంఠంలో ఉన్న పీర్ల మసీదు, జిల్లా లోని ప్రతి గ్రామ శివారులో ఉన్న స్మశాన వాటిక వంటి భూములు ఆక్రమణకు గురైనా.. పట్టించుకునే నాథుడే లేడు. మరి కొన్ని భూములకు నకిలీ ఎన్ఓసి జారీ చేసి భూకబ్జా దారులకు కట్టబెట్టారు. నకిలీ ఎన్ఓసి పైచర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు ఉన్నా.. వక్ఫ్ ఇన్స్పెక్టర్ పట్టించుకోవడం లేదు. అలంపూర్, మానవపాడు, ఉండవెల్లి మండలాల్లో ఉన్న పీర్ల మసీదు భూముల పన్నులు నామ మాత్రంగా చెల్లించి మిగతా సొమ్మును స్వాహా చేసినట్లు తెలుస్తోంది. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కన్ను పేద ఇనాం రైతులపై పడింది. ధరణి వచ్చాక ఇనాం భూములు అన్నీ వక్ఫ్ ఖాతాలో పడేశారు. దీనితో రైతులకు రావాల్సిన రైతు బంధు, రైతు భీమా, రైతు రుణాలు అందక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. సేతువార్, ఖస్రా, చేసాల, ఓల్డ్ ఆర్ఓఆర్, న్యూ ఆర్ఓఆర్ నుండి వస్తున్న ఎంతో మంది ఇనాం దారుల పేర్లను ధరణి నుండి తొలగించారు. తమ భూములు వక్ఫ్ జాబితాలోకి రావు అని ఇనాం రైతులు, పట్టాదారు రైతులు చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ దస్తవేజులను పరిశీలించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

***వక్ఫ్ బోర్డ్ సమస్యలను పట్టించుకొనే పాపాన పోలేదు..***

***– ఓపి లేకుండానే.. వక్ఫ్ ఖాతాలోకి***

ఇనాం భూములలో భూసేకరణ చేసిన అధికారి భూసేకరణ రుసుమును సంబంధిత న్యాయస్థానాలలో ఓపి ద్వారా జమ చేసేవారు. భూ సేకరణ చేసిన రుసుమును ఓపి చేయకుండా వక్ఫ్ బోర్డ్ ఇనాందారుల పేర్లు అవార్డు నుండి తొలగించి, భూ సేకరణ చేసిన రుసుమును వక్ఫ్ బోర్డుకు చెల్లిస్తున్నారు. దీనితో సదరు ఇనాందారుల అనువంశ చరిత్ర కనుమరుగై పోతుంది.

***మహబూబ్ : రైతు, ముల్కల్‌పల్లి***



గద్వాల మండల పరిధిలోని ముల్కల్‌పల్లి శివారులో సర్వే నెం. 194 ఖస్రా, ఆర్ఓఆర్‌లో పట్టగా మా భూమి ఉన్నది. మేము పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్నాం. తహశీల్దార్ ప్రొసిడింగ్ సైతం కలిగి ఉన్నాం. నూతనంగా వచ్చిన ధరణి లో వక్ఫ్ భూమి అంటూ నిషేధిత జాబితాలో పెట్టారు. కార్యాలయాల చుట్టూ తిరిగినా అధికారులు స్పందించడం లేదు.

***చిన్న షేక్ హుసేన్ : రైతు, చెన్నిపాడు***



మానవపాడు మండల పరిధిలోని చెన్నిపాడు శివారులో సర్వే నెం.156 ఇనాం భూమిలో మా పూర్వికుల నుండి ఇప్పటి వరకు సాగు చేస్తున్నాం. మానవాడు తహశీల్దార్ పాస్ పుస్తకాలు సైతం జారీ చేశారు. సాగు భూమిపై వక్ఫ్ బోర్డు అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. వక్ఫ్ భూమి అంటూ బోర్డు పెట్టారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశాము. స్థానిక వక్ఫ్ అధికారి నిర్వాకం కారణంగానే మేము కార్యాలయాల చుట్టూ తిరుగుతూ.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

***జహీర్ : రైతు, ముల్కల్‌పల్లి***



గద్వాల మండలపరిధిలోని ముల్కల్‌పల్లి శివారులో మా అమ్మ పేరిట పట్టా భూమి ఉన్నది. వక్ఫ్ అధికారులు అక్రమంగా మా భూమిని వక్ఫ్ భూమిగా నమోదు చేశారు. ఇందుకు సబంధించి మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు సర్పించినా ఫలితం లేదు. ఏ అధికారిని కలిసినా కొట్టుకు వెళ్ళండి అంటారు. కోర్టుకు వెళ్ళాలి అంటే.. ఆర్థికంగా పరిస్థితి లేదు. ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి.

# టిక్..టిక్..టిక్

(మొదటిపేజీ తరువాయి)

చెందిన వారి ఓట్లు ఎక్కుగా ఉన్నప్పటికి గుండుగుత్తగా ఏ ఒక్కరికి పడే అవకాశాలు లేవు. ఉపకులంకన్నా వ్యక్తులు, పార్టీల పరంగానే ఎక్కువ ప్రాధాన్యత ఉండే అవకాశాలున్నాయి. అభివృద్ధి అంశాలు ఎప్పటిలాగే ఈసారి కూడా షరామామూలుగానే ఉన్నాయి. వాటిప్రభావం అంతంత మాత్రమేనని చెప్పుకోవచ్చు గతంలో ఎంపిగాఉన్న మల్లురవిగానీ సిట్టింగ్ ఎంపి తాజాగా బిజెపిలో చేరిన రాములుగానీ వీరిద్దరికన్నా ముందుండిన ఏ ఒక్క ఎంపిగానీ ఈ నియోజకవర్గ ప్రజలకు శాశ్వత ప్రాతిపాదికన ఉపాది అవకాశాలు పెంచే విధంగా చేసిన పనులు చెప్పదగ్గవి ఏవీ లేవు. ఇక బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అసలు ఈ నియోజకవర్గానికే కొత్త అని చెప్పుకోవచ్చు.

***జంప్ జిలానీలే..*** నాగర్‌కర్నూల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రదానపోటీ దారులైన కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపిలలో బిఆర్ఎస్‌లలో బిజెపి బిఆర్ఎస్ అభ్యర్థులు కేవలం ఎన్నికల ముందు ఆయా పార్టీలో చేరిన జంప్‌జిలానీలే. బిఎస్పి నుండి రాజకీయ అరంగేట్రం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ ఆపార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిన తర్వాత పార్లమెంటు ఎన్నికల ముందు బిఆర్ఎస్‌లోచేరాడు. ఇక బిఆర్ఎస్ నుండి గెలిచి సిట్టింగ్‌ఎంపి గా ఉన్న రాములు చివరిక్షణంలో అక్కడ టికానాలేక కొడుకు భరత్ ప్రసాద్‌తోపాటు బిజెపిలో చేరి టిక్కెట్టు సాధించుకున్నాడు.

***అసెంబ్లీ సెగ్మెంట్లు బలా బలాలు..*** నాగర్‌కర్నూల్‌పార్లమెంట్ పరిధిలోకి నాగర్‌కర్నూల్,వనపర్తి ,గద్వాల జిల్లాల పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు వస్తాయి. ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల జిల్లా పరిదిలోని గద్వాల, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ విజయయం సాదించగా మిగతా ఐదు సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్తులు గెలిచారు. ప్రస్తుతం ఆరెండు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ బలం ఏమేరకు నిలబెట్టుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. ఈ పార్లమెంటు ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గంలో బిజెపి పై చేయి కాగలదన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇక అలంపూర్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో సాదించినమెజారిటీ బిఆర్ఎస్ సాదించకున్నా పట్టునిలుపుకునే అవకాశాలు న్నాయంటున్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్‌పార్టీ గతంలో కన్నా ఓట్లశాతం పెరిగే అవకాశాలు న్నాయని, బిజెపి సైతం గతంలోకన్నా ఓట్లు ఎక్కువగానే సాదించే అవకాశాలున్నాయి. మిగతా ఐదు అసెంబీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పరిస్థితి మెరుగ్గాఉన్నా బిజెపి సైతం గతంలోకన్నా ఎక్కువగా ఓట్లు సాదించనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరులక్షలపై చిలుకు ఓట్లతో కాంగ్రెస్‌పార్టీ ముందంజలో ఉండగా బిఆర్ఎస్ ఐదులక్షల చిలుకు, బిజెపిలక్ష ఓట్లు సంపాదించుకో గల్గింది. లక్ష మెజారిటీతో విజయం సాదించిన కాంగ్రెస్ ఈసారి ఏమేరకు ఆమెజారిటీ నిలబెట్టుకోగలదన్నది సందేహాస్పదంగానే ఉంది. చతికిల బడినబిఆర్ఎస్ ఎంతవరకు నిలదొక్కుకోగలదు? మోది ప్రభంజనంతో బిజెపికి చాపకిందినీరులా ఓట్లు సాదించుకోగల్గినా అట్టడుగునుండి అంతెత్తుకు ఎదిగేంత పరిస్థితిపై సందేహాలు వ్యక్త మవుతున్నాయి.

***ఓవరాల్‌గా పరిశీలిస్తే ..*** అసెంబ్లీ ఎన్నికల్లో అట్టడుగున ఉన్న బిజెపి అనూహ్యంగా పుంజుకుంటుందన్న విషయంలో ఎలాంటి సందేహాలులేవు. ఐతే బిజెపికి వచ్చే ఓట్లు అసెంబ్లీఎన్నికల్లో రెండవ స్థానంలో ఉన్న బిఆర్ఎస్ నుండి ఏమేరకు బదలాయింపు జరుగుతుంది. అనూహ్యంగా దూసుకు పోయిన బిజెపి కాంగ్రెస్‌ను ఏమేరకు దెబ్బతీయగలదు ?అదికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అగ్ని పరీక్షలా మారిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఏమేరకు తన పట్టు నిలుపుకోగలదు? ఓట్లు తగ్గినా సీటు దక్కించుకోగలదా? మరికొద్ది గంటల్లో తేలనుంది.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ

## - పనులను త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఆయా పాఠశాలల్లో పనులను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీ అధికారి( డిపిఓ) కృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం నందు తెల్కపల్లి మరియు లింగాల మండలాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లకు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు



సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం పాఠశాలలో మౌలిక వసతులు కిటికీలు, తలుపులు, మరియు విద్యుత్ సౌకర్యం వంటి పనులను పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు సిద్ధంగా ఉండాలని మహిళా సంఘాల సభ్యులకు ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో లింగాల ఎంపీడీవో ఏ ఆంజనేయులు, తెలకపల్లి ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీ ఓ కర్ణ, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు, మండల విద్యాధికారి చంద్రుడు, మండల నోడల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి సోమవారం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అహ్లాదకరమైన వాతావరణంలో కళాశాల ఉందని, సుశిక్షితులైన అధ్యాపకుల బోధనల పట్టుదలతో విద్యార్థులు గత సంవత్సరము ఉత్తమ ఫలితాలతో ప్రతిభాపాటవాలు చాటి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారన్నారు, కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయనీ విద్యార్థులు త్వరపడి అడ్మీషన్లు కావాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణయ్య, సదానందం గౌడ్, లైబ్రేరియన్ లక్ష్మీకాంత్ సాగర్, రాజేష్, మల్లేష్, శ్రీనివాస్, నయీమ్, బాలరాజ్, జుబేర్ , మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన ఎరువులు విత్తనాలను మాత్రమే విక్రయించాలి

- నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు
- మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలను విక్రయించాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అచ్చంపేట మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య హెచ్చరించారు సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యాపారస్తులు విత్తనాలు, ఎరువులను విక్రయించాలని నిబంధనలను ఉల్లంఘించి చట్టవిరుద్ధ పనులు చేస్తూ పట్టుబడితే లైసెన్సు లు రద్దు చేస్తామని తెలిపారు ఫర్టిలైజర్ షాప్ లో కొనుగోలు చేసిన రైతులకు విధిగా రసీదులను ఇవ్వాలని, ధరల పట్టిక. స్టాక్ బోర్డులు అందరికీ కనిపించేలా పెట్టాలని సూచించారు రైతులకు ఎంఆర్పి ధరలతోనే విక్రయించాలని ప్రతిదీ రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.

## పాలిసెట్‌లో స్టేట్ ర్యాంకు సాధించిన శిశు మందిర్ విద్యార్థి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె, సన్ దిష్ సోమవారం వెలువడిన పాలి సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో 82, అగ్రికల్చర్ విభాగం లో 36 స్టేట్ ర్యాంకును సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ ర్యాంకు సాధించిన సన్‌దీష్‌ను ప్రధానోపాధ్యాయులతోపాటు, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని లో జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా, పార్టీ జెండా ను ఎగరవేశారు. ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల నివాళి అర్పించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలిసి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ 14 ఏళ్లు కోట్లాడి తొలి మలిదశ ఉద్యమంతో నిజం చేసి కేసీఆర్ పదేళ్ల పాలనతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారన్నారు. తెలంగాణలో రైతులకు రైతు బీమా, రైతు బంధు, 24 గంటల కరెంటు సబ్సిడీ ఫర్టిలైజర్ రైతు వేదిక, వరి కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేసి కొత్త వ్యవసాయ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు మాయ మాటలు చెప్పి మోస పూర్వకమైన మాటలు చెప్పి అధికారం చేపట్టిందన్నారు. ఇలాంటి హామీలను అమలు చేయలేకపోతున్నదన్నారు. మరొకసారి తెలంగాణలో పాలమూరు జిల్లాలలో 60 ఏళ్ల కిందట పాలన మళ్లీ వచ్చే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారన్నారు. కరెంట్, తాగునీటి కష్టాలు, వలసలు వెళ్లే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే జరగబోయే ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. అదేవిధంగా ఉమ్మడి పాలమూరు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నవీన్ రెడ్డి ని గెలిపించినందుకు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ పూర్తి

- అబ్జర్వర్ల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్,
- జిల్లాఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పిఉదయ్ కుమార్



నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల పరిశీలకులు రుచేస్ జైవన్షీ, కౌంటింగ్ అబ్జర్వర్ సత్పాల్ శర్మ, గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్, సమక్షంలో రెండవ రాండమైజేషన్ పూర్తిచేశారుపార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను సోమవారం పూర్తి చేశామని ఈనెల 4 తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కు అవసరమైన సిబ్బంది రెండవ రాండమైజేషన్ పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపినారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎన్.ఐ .సి సమావేశమందిరములో సాధారణ ఎన్నికల పరిశిలకులు,రుచేస్ జైవన్షీ కౌంటింగ్ అబ్జర్వర్, సత్పాల్ శర్మ సమక్షంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సంబంధించిన 7 నియోజక వర్గాల కౌంటింగ్ సిబ్బంది, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సిబ్బందిని రెండవ రాండమైజెషన్ నిర్వహించి ఏడు కౌంటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన 106 టేబుల్ లకు సంబంధించిన కౌంటింగ్ సూపర్ వైజర్స్ 127, కౌంటింగ్ అసిస్టెంట్స్ 131, మైక్రో అబ్జర్వర్స్130 సిబ్బందిని కేటాయించారు. 14 పోస్టల్ బ్యాలెట్ టేబుల్ లకు సంబంధించి 16 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 16 మంది అసిస్టెంట్ సూపర్వైజర్లు, 16 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించినట్లు తెలిపారుఈ మేరకు కౌంటింగ్ సిబ్బందిని సెకండ్ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం ఖరారు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్ ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, వనపర్తి అదనపు కలెక్టర్ నగేష్, గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా స్త్రీనిధి రుణాల మంజూరు : శ్రీనిధి మేనేజర్ విక్రమ్ కుమార్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మహిళా సమాఖ్య లు, ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు అందచేస్తున్న అత్యవసర మరియు జీవనోపాధి రుణాలు పారదర్శకంగా అందించేందుకు పూర్తి చర్యలు చేపడుతున్నట్లు స్త్రీ నిధి మేనేజర్ విక్రమ్ కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధి లోని గంగారం గ్రామ సంఘం నందు హెచ్ ఆర్ ఏపీయం అనిల్ తో కలిసి ఎలక్ట్రానిక్ డాక్యుమెంటేషన్ ప్రక్రియ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మహిళా సంఘ సభ్యులకు బిజినేపల్లి మండల పరిధి లో 5 కోట్ల67లక్షలు ఋణం గా మంజూరు చేయనున్నట్టు తెలిపారు.ఆధార్ ఆధారిత ధృవీకరణ ద్వారా ఎలక్ట్రానిక్ డాక్యుమెంటేషన్ పూర్తి చేసి అర్హులైన సభ్యులకు ఋణం మంజూరు చేయనున్నట్టు తెలిపారు. సభ్యులు స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధులను వృద్ధి చేసుకోవాలని , సమిష్టి బాధ్యతతో క్రమం తప్పని చెల్లింపులు జరుపుతూ వడ్డీలేని రుణాల కు అర్హత కలిగి ఉండాలని సూచించారు. అన్ని గ్రామ సంఘాల పరిధి లో ఈ డాక్యుమెంటేషన్ ప్రక్రియ వేగవంతం చేసి సభ్యులకు సకాలం లో రుణాలు మంజూరి జరిగేలా క్షేత్ర స్థాయి సిబ్బందితో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో సీసీ ప్రశాంత్, వివోఏ ప్రమీలమ్మ, లీడర్ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని స్వశక్తితో ఎదగాలి

- ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళా రెడ్డి



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి రంగారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్ జనంపల్లి శశికళా రెడ్డి అన్నారు. సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలో రజక సంఘం రాజాపూర్ మండల అధ్యక్షులు దండు శంకర్ ఏర్పాటుచేసిన శంకర్ డ్రై క్లీనింగ్ అండ్ సారీ రోలింగ్ సెంటర్, లాండ్రీ సెంటర్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అని దండు శంకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు వనపర్తి నరహరి, తిరుమలాపూర్ యాదయ్య, నజీర్ బేగ్, శ్యాంసుందర్ రెడ్డి, బుగ్గయ్య, తిరుపతయ్య, బైండ్ల నరసింహ, భీమగళ్ల నరసింహ, వెంకటేష్, అనిల్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కాంత్ రెడ్డి, చాకలి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలలో భారీ వర్షం

## - జలకల సంతరించుకున్న చెరువులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** నల్లమల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగి పొర్లాయ్. మండలంలోని చంద్రబాబుకు వరద నీరు చేరింది. నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారం, ఎల్లపల్లి, అమ్రాబాద్, మన్ననూర్ గ్రామాల్లో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుంచి నీరు పలు చెరువుల్లోకి చేరింది భారీ వర్షం కురవడం వల్ల రైతులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షం కురవడంతో చెరువులు జలకల సంతరించుకున్నాయి.

# ఎస్.పి.దేవరాజును ఘనంగా సత్కరించిన మున్సిపల్ చైర్మన్ బి.యస్. కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణానికి చెందిన ఎస్. పి.దేవరాజు తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్, కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.పి దేవరాజుకు మిఠాయి తినిపించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం మున్సిపల్ చైర్మన్ కీ ఎస్.పి దేవరాజు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.కోటేష్ కొండపల్లి ఈశ్వర్ ఎల్లప్ప జనార్దన్ రెడ్డి జయకృష్ణ తులసి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రభాకర్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా కేశవరం గ్రామానికి చెందిన యం ప్రభాకర్ నియామకం కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టికి చేసిన విస్తృత సేవలకు గుర్తింపుగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి వచ్చిందని తెలియజేశారు. పార్టీకి ఇప్పటి వరకు చేసిన సేవలకు ఇది మంచి గుర్తింపు అని రాబోయే కాలంలో యువతను కాంగ్రెస్ పార్టీ తరపున పని చేసేలా నా శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. నాకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు గాను మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు షేక్షవళి, జిల్లా యన్ ఎస్ యూ ఐ నాయకులు దీపక్ మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ ను యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్తీక్, సంపత్ కుమార్, రాజు నవీన్ లు సన్మానించడం జరిగింది.

# సైకిల్ తొక్కండి ఆరోగ్యంగా ఉండండి ఆరోగ్యమే మహాభాగ్యం






**మక్తల్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3న ప్రపంచ సైకిల్ దినోత్సవ సందర్భంగా మక్తల్ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా 30 మంది బాలబాలికలు సైకిల్ తొక్కండి ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే మహాభాగ్యం ,భారత్ మాతాకీ జై అను నినాదాలు ఇస్తూ, ప్రజలలో అవగాహన కల్పించుటకు ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2018 జూన్ 3 నుండి ప్రపంచవ్యాప్తంగా సైకిల్ దినోత్సవం జరుపుకొని ,సైకిల్ తొక్కడం మూలంగా కలుగు ప్రయోజనాలు వివరిస్తూ, శారీరక శ్రమను వాడడం, ఫిట్నెస్ ఉపయోగంగా ఉంటుందని ,రోగ నిరోధక శక్తిని పెంచునని, వాయు ,శబ్ద కాలుష్యాన్ని తగ్గిస్తుందని, మానసిక ఆరోగ్యానికి మంచిదని, చురుకుతనము, గుండె ,రక్తనాళాలు, ఊపిరితిత్తులు ,కీళ్ల కదలికలు, కండరాలు, ఎముకలు, సైకిల్ వాడడం మూలంగా దృఢంగా ఉంటాయని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని , కొవ్వు స్థాయిని తగ్గిస్తుందని, సామాన్య మానవుని గమ్యానికి చేర్చేది సైకిల్, ధనవంతులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాయామము కొరకు ఉపయోగపడేది సైకిల్, ఇంధనం లేకుండా తక్కువ ఖర్చుతో ప్రయాణించేది సైకిల్ తొక్కుడు బండి అని జిల్లా ప్రధాన కార్యదర్శి బి .గోపాలము అన్నారు. ఈ ర్యాలీలో పీఈటీలు బి.రూప,సి.అమ్రేష్,ఎస్.రమేష్ కుమార్,30 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ నెల 3న జరగాల్సిన నారాయణపేట జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలను వర్షం కారణంగా వాయిదా వేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. త్వరలో నిర్వహించే ఎంపిక తేదీని తెలుపుతామని ఆయన తెలిపారు.

# బీడీ కార్మికుల కూలీ రేటు పెంపు : వెయ్యి బీడీలకు రూ. 235

## - బీడీ కార్మిక సంఘాలతో యజమానుల చర్చలు సఫలం



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సింధు హెూటలో బీడీ కార్మికుల కూలీ రేటు పెంచాలని బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యలతో కార్మిక సంఘాల నాయకులు సోమవారం చర్చలు నిర్వహిచడం జరిగింది. ఈ ఐదో దాఫా చర్చలో వేయి బీడీలకు రూ.230 కూలీ మరియు ప్రవీడెంట్ ఫాండ్ వాటా 5. రూ మొత్తం కలిపి వేయి బీడీలకు రూ 235. రూపాయలు పెంచడంతో కార్మిక సంఘాలు చర్చలు ముగిషాయి పెంచిన కొత్త కూలీ ఏప్రిల్ నుండి అమలు ఆవుతుంది. ఈ చర్చలో బీడీ ఫ్యాక్టరీ యాజమానూలు సోహెల్ సెట్. సుధాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వసీమ్,సెట్. జియా సెట్,బీడి. కార్మిక సంఘాల నాయకులు ఐఎఫ్టియు నుండి కే. సూర్యం, జె ఎన్ దేవధానం, కోళ్ల వేంకటన్న, పి. అరుణ్ కుమార్, ఎ .కొండన్న, సిఐటియు. నుండి ఎండి. మహిముద్, వేణుగోపాల్, బుచ్చన్న, ఏఐటీయూసీ నుండి వెంకటేష్, రామ్మోహన్, రాబర్ట్, ఐ ఎన్ టి యు సి .నుండి అబ్రహం, టి ఎఫ్ టి యు. నుండి ఖలీల్, యాదగిరి, తోపాటు ఐఎఫ్టియు. జిల్లా అధ్యక్షులు సాంబశివుడు, ఐఎఫ్టియు. జిల్లా కోశాధికారి కే. గణేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర శతాబ్ది దినోత్సవ ముగింపు వేడుకలు





**మక్తల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆవరణంలో ఆదివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పది సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించిందని చెప్పారు బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన దశాబ్ది ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో స్పందన వచ్చింది అన్నారు బిఆర్ఎస్ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యకర్తలు సైనికులుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని అది ఎంతో సంతోషదగా విషయం అని అన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పోరాటం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావలసిందిగా మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం పైన తీవ్రమైన వ్యతిరేకత ప్రజల్లో ఉందని దానిని స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు మున్సిపాలిటీ కౌన్సిలర్లు మొగిలిప్ప రాములు అన్వర్ బిఆర్ఎస్ నాయకులు చందపూర్ అశోక్ కుమార్ గౌడ్ ఎలిగండ్ల బాలప్ప చుట్ల శంకర్ సోమ్ భూపాల్ గౌడ్ వన్నెకారి రాజు శివారెడ్డి గార్లపల్లి నరసింహారెడ్డి చిట్యాల ఉమా శంకర్ గౌడ్ కానాపురం వెంకటయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ అప్పి రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీరును బయటికు పంపించడానికి అధికారుల పర్యవేక్షణలో కాలువను తీపిస్తున్న బండ్ల చంద్రశేఖర్ రెడ్డి





**ధరూర్ మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి రహదారిపై ఉన్న నీటి నిల్వ ప్రజలను చాలా ఇబ్బంది పడుతున్నారు.ఆ వర్షపు నీరును బయటికి పంపించడానికి ఇరువైపులా కాలువను తవ్వి ఆ కాల్వల ద్వారా వర్షపు నీటిని మళ్ళించని ధరూర్ మండల అధికారులను సూచించారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జాకీర్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఉన్నారు.

# ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన ఎమ్మెల్సీ దంపతులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ విజయం సాధించిన ఎమ్మెల్సీ స్వాతి నవీన్ కుమార్ రెడ్డి దంపతులు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి, నా ఎమ్మెల్సీ గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బి ఫాం ఇచ్చిన రోజు నుండి పోలింగ్ రోజు ఫలితాలు వెలువడేదాకా వెన్నంటు గా ఉండి నా విజయానికి పూర్తి బాధ్యత స్వీకరించి నా గెలుపు కోసం కృషి చేసినందుకు ఎమ్మెల్యే ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, పార్టీ అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు శాలువా కప్పి, పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మేజర్ న్యూస్:** సోమవారం ప్రజా వాణి కార్యక్రమంలో బాగం గా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 04 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# విద్యార్థులకు అండగా షి టీమ్ పోలీసులు : ఏఎస్ఐ శ్రీదేవి



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ... విద్యార్థులు చిన్న తనం నుండి చదువు కష్టపడి బాగా చదవాలని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని వారికి సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో షీ టీం పోలీసులు విద్యార్థులు, మహిళలకు అండగా ఉండటం జరుగుతుందని ఎవరైనా వేధింపులకు గురి చేసిన, సోషల్ మీడియా వేదికగా మహిళను వేధించిన, ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో పెడతామంటూ బ్లాక్మెయిల్ చేసిన అలాంటివారు జిల్లా షి టీమ్ పోలీస్ సెల్ నెంబర్ 8712670398 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ళ చూసి మోసపూరిత ఆశల గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, సమిన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తేలికపాటి వర్షానికే... పేట ఆర్టీసీ బస్టాండ్ బురద మయం

**- బస్టాండ్‌లో నిలిచిన నీరు - బురదలో ఇరుక్కున్న బస్సులు - ఓరిగిపోయిన పార్కింగ్ షెడ్డు**







**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఉన్న నారాయణ పేట కొత్త బస్టాండ్ లో వర్షపు నీరు నిలిచి పోయింది. ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడడంతో బస్టాండ్ ముందు నీరు నిలిచి ఎటూ పోలేక చెరువుల తలపించింది. ఈదురుగాలికి బస్టాండ్ ప్రాంగణం లో ప్రయాణికుల వాహనాలు నిలుపుకోవడానికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ షెడ్డు విరిగి పోయి పార్కింగ్ చేసిన వాహనాలపై వాలిపోయింది. ప్రయాణికులు బస్టాండ్ లో కూర్చోవడానికి, నడవడానికి కూడా వీలు లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిపో అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఆదివారం కురిసిన వర్షానికి ఆర్టీసీ బస్టాండ్ లో నీరు చేరి బురద మయంలో కూరుకుపోయింది. బస్టాండ్ ముందు రాత్రి లో నిలిపిన బస్సు బురదలో ఇరుక్కుపోయింది. జేసిబి సయహం తో బస్సులను బురదలో నుండి బయటకు లాగడం చూసి ప్రయాణీకులు అశ్చార్యం చూశారు. జిల్లా కేంద్రంలో బస్టాండ్ తేలికపాటి వర్షానికే ఇలా తయారైంది అని ప్రయాణీకులు ప్రశ్నించుకున్నారు. ప్రయాణికులు బస్టాండ్ లోకి రావడానికి సోమవారం ఉదయం అవస్థలు పడ్డారు. ప్రయాణికులు ఇబ్బందులను గమనించి వర్షపు నీరు బయటకు మళ్ళించి బస్టాండ్ పరిశుభ్రపరచాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద చిన్న చినుకు పడితే చాలు నీరు నిలవడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారడం ముఖ్యంగా వృద్ధులు బస్టాండ్ లోకి వెళ్లే ముందు నీరు నిలవగా ఉండటం బస్ పాయింట్ మీదకు బస్సులు రావడంతో ప్రజలు వర్షపు నీటిని లో నడవటం జరుగుతుంది. తక్షణమే అధికారులు ఇక ముందూ రాబోయే వర్షాకాలపు బస్టాండ్ లో నిలువకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టలాని ప్రయాణీకులు కోరుతున్నాను.

# ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** నగర్ కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గంలోని 2 అసెంబ్లీ సెగ్మెంట్లు గద్వాల, అలంపూర్ పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాములో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం ఉదయం 8:00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించే దుకు వీలుగా కౌంటింగ్ సిబ్బందికి అన్నివిధాలుగా సన్నద్ధం చేశామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఇప్పటికే పలు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించామని అన్నారు. ఎలాంటి పొరపాట్లు, గందరగోళానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం కూడా ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోలైన ఓట్ల లెక్కింపు కోసం గద్వాల సెగ్మెంట్ కు 16, అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ కు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుందని, మధ్యాహ్నం 3.00 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీవో రాంచందర్, గద్వాల్, అలంపూర్ తాసిల్దార్లు ఎన్నికల విభాగం తహసీల్దార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం



**పానగల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో సోమవారం టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం సభ్యులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు వ్యవసాయ అధికారి మల్లయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశాలతో విత్తన టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎరువుల దుకాణాలలో విత్తనాలు, ఎరువులు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని ఎరువుల దుకాణం యజమానికి సూచించినట్లు తెలిపారు, విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు వాటికి సంబంధించిన రసీదులను తప్పనిసరిగా జారీ చేయాలని తెలిపారు, ఎరువులు విత్తనాల విక్రయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు, కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అశోక్, హెడ్ కానిస్టేబుల్ రోశయ్య తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
4 జూన్ 2024

## కౌకుంట్ల మండల గుముడాల చక్రవర్తి గౌడ్ : గ్రీన్ ఛాంపియన్ 2024 అవార్డుకు ఎంపిక

### - జూన్ 5న కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ శాంత కుమారి చేతుల మీదుగా అవార్డు అందజేత



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతియేటా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసిన వ్యక్తులకు సంస్థలకు ఇచ్చే గ్రీన్ ఛాంపియన్ అవార్డు 2024కు, తెలుగు భాషోపాధ్యాయుడు గుముడాల చక్రవర్తి గౌడ్ ఎంపికైయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలం అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చక్రవర్తి గౌడ్ కు వ్యక్తిగత విభాగంలో ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి చక్రవర్తి గౌడ్ కు ప్రత్యేక ఆహ్వానం అందింది. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన, నీటి వనరుల సంరక్షణ వంటి వివిధ అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం కలిగిస్తూ మొక్కలు నాటి సంరక్షించినందుకు గ్రీన్ ఛాంపియన్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5న హైదరాబాద్ లోని కాలుష్య నియంత్రణ మండలి ఆడిటోరియంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ శాంతికుమారి చేతులమీదుగా చక్రవర్తి గౌడ్ గ్రీన్ ఛాంపియన్ అవార్డు అందుకోనున్నారు. జిల్లా ఉపాధ్యాయునికి గ్రీన్ ఛాంపియన్ అవార్డు లభించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ ,ఏ యం ఓ దుంకుడు శ్రీనివాస్, సి ఏం ఓ బాలు యాదవ్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ అప్పంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ అన్నారు.

## పిడుగుపాటుకు పాడి ఆవు మృతి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన తిప్పారెడ్డిపల్లి శ్రీను అనే రైతుకు చెందిన పాడి ఆవు పిడుగుపాటుకు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల ప్రకారం తిప్పారెడ్డిపల్లి శీను అనే రైతు కు చెందిన పాడిఆవు తన వ్యవసాయ పొలంలో కట్టేసి ఉండగా సోమవారం తెల్లవారుజామున ఉరుములతో కూడిన వర్షంతో పాటు ప్రమాదవశాత్తు పిడుగు పడటంతో పాడి ఆవు మృతి చెందింది. పాడి ఆవు ధర సుమారు 70 వేలు ఉంటుందని రైతు తెలిపారు. పాడి ఆవు ఆకాల మృతితో ఉపాధిని కోల్పోయినట్లు రైతు రోధిస్తూ తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని రైతు కుటుంబం కోరారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తారంగా పడిన వర్షాలు విత్తనాలు వేయడానికి ఎంతో ఉపయోగకరం

### - ముఖ్య ప్రణాళిక అధికారి జి.జీవరత్నం



**నారాయణపేట, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి విస్తారంగా వర్షాలు పడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి, జీవరత్నం ధన్వాడ మండలంలోని వర్షపాత కేంద్రాన్ని సందర్శించి వర్షపాత నమోదు వివరాలను పర్యవేక్షిం చారు. ధన్వాడ మండలములో 43.4 మిల్లీమీటర్ వర్షపాతము నమోదు అయినదని తెలిపారు. ఇక ఆ మండల జూన్ నెల సగటు వర్షపాతము 90.0 మి . మీటర్ గా ఉన్నదని తెలిపారు. ఇక నారాయణపేట జిల్లా మొతంగా 49.2 మి. మీ. సగటు వర్షపాతము తో అన్ని మండలముల మాత్రము 639.9 మి. మీ వర్షపాతము నమోదు ఐనదని ఈ వర్షపాతము రైతులు తమ తమ పొలలోలో దుక్కి దున్నడానికి విత్తనలు వేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరము లో నైరుతి రుతుపవనాలు సకాలములో ప్రవేశించినట్లు సోమవారం నారాయణపేట జిల్లాలో అత్యధికంగా మరికల్ మండలములో 84.2మి. మీ కాగా ఆ తరువాత మద్దూరు మండలములో 79.5 మి. మీ నర్వ మండలములో 71.1 మి.మీ ఉట్కూరు మండలములో 67.7 మి.మీ నారాయణపేట మండలములో 61.1 మి.మీ మాగనూరు మండలములో 43.2 మి. మీ కృష్ణ మండలములో 41.7 మి.మీ మక్తల్ మండలములో 41.4 మి.మీ గుండుమల్ మండలములో 40.5 మి. మీ, దామరగిద్ద మండలములో 28.5 మి .మీ కొత్తపల్లె మండలములో 21.3 మి. మీ మరియు కోస్గి మండలములో 17.6.మి . మీటర్ల వర్షపాతము నమోదు ఐనదని తెలిపినారు.

# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్








**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** లోక్ సభ ఎన్నికల్లో భాగంగా జూన్ 4 న జరిగే నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధిచిన ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నాగర్ కర్నూలు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోకవర్గానికి సంబంధించిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల లెక్కింపు కేంద్రాలను నాగర్ కర్నూల్ జిల్లాలోని నెల్లికొండ మార్కెట్ యార్డ్ గోదాముల్లో ఏర్పాటు చేయడం జరిగింది.వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంలో కలెక్టర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అవసరమైన మౌలిక వసతులు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం 8 గంటల నుండి ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపుకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, ఆర్.పాండు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పర్యావరణ అనుకూల ఉత్పత్తులపై మహిళా రైతులు అవగాహన కలిగి ఉండాలి

### - వ్యవసాయ విశ్వవిద్యాలయం నోడల్ ఆఫీసర్ డాక్టర్ సీమ, విజయలక్ష్మి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** పర్యావరణ అనుకూల ఉత్పత్తులపై సామాజిక విజ్ఞాన కళాశాల కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం మహిళా రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోనిఅగ్రహారం పొట్లపల్లి గ్రామంలో మహిళా రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోడల్ ఆఫీసర్ డాక్టర్ సీమ, డాక్టర్ విజయలక్ష్మి, షెడ్యూలకులాల వారికి పర్యావరణపై సమాజంలో పర్యావరణను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని పర్యావరణను కాపాడే విధంగా పర్యావరణానికి అనుకూలమైన ఉత్పత్తులపై ప్రత్యేక శిక్షణ లో భాగంగా వెదురు తో తయారుచేసి అనుకూల ఉత్పత్తులపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు ఇందులో దాదాపు 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలలో పిజెటిఎస్ఏ విశ్వవిద్యాలయం ముందంజలో ఉందంటూ డాక్టర్ నీలారాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత హేమలత, డాక్టర్ విల్క పాల్, వనరుల నిర్వహణ మరియు వినియోగదారుల శాస్త్ర విభాగము విద్యార్థులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలి : ఎస్పీ హర్షవర్ధన్





**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించడం ధ్యేయంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ అన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగాలంటే పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి ముఖ్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికలు కౌంటింగ్ నిమిత్తం బందోబస్తు కి వచ్చిన పోలీస్ అధికారులతో సోమవారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ జరిగే ప్రదేశం పాలమూరు యూనివర్సిటీ నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఇందుకు ప్రజలు నాయకులు అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు వుంటుందనన్నారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పి సురేష్ కుమార్,మహబూబ్నగర్ టౌన్ డిఎస్పి వెంకటేశ్వర్లు,డిసిఆర్బి డీఎస్పీ రమణారెడ్డి, నారాయణపేట డిఎస్పి లింగయ్య, డిటిసి డిఎస్పి నర్సింలు పాల్గొన్నారు.

# కూలీల బోనస్ పక్కదారి

- విකారాబాద్ ఫారెస్టు కార్యాలయంలో రాజమేలుతున్న అవినీతి అధికారులు..!
- తూనీకాకు కూలీల బోనస్‌ను తన అనుచరుల అకౌంట్‌కు బదిలీ
- అవినీతి ఆరోపణలపై విచారాణ చేపట్టిన విజిలెన్స్ డిఎఫ్ఓ రాజశేఖర్
- దీనికి ప్రధాన సూత్రధారి రేంజ్ ఆఫీసర్ అంటూ ఆరోపణలు..!

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జూన్ 03)ః ఎట్టకేలకు వికారాబాద్ ఫారెస్టు కార్యాలయంలో ఉన్న అవినీతి అధికారులు చిక్కులో పడ్డారు. ఆ కార్యాలయం లో ఎన్నో ఏళ్లుగా అవినీతికి పాల్పడుతున్న అధికారులకు తెర పడినట్లు తెలుస్తుంది. వివరాలలోకి వెళితే... 2017 నుండి ఫారెస్టు శాఖ కాంట్రాక్టు పద్దతిన కూలీలతో తూనీకాకు తెంపిస్తుంది. అయితే వికారాబాద్ జిల్లాలో మొత్తం 8 క్లస్టర్‌గా విబజించి కాంట్రాక్టర్లు తెంపిన తూనీకాకును సేకరించి ఫారెస్టు శాఖకు పంపిస్తుంది. 2017-18 సంవత్సరంలో తూనీకాకుకు ఫారెస్టు శాఖకు అధిక లాభాలు రావడంతో ఉన్నత అధికారులకు తూనీకాకు తెంపిన కూలీలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. అందులో కూలీల వివరాలను తెలుపాలని ప్రధాన కార్యాలయం నుండి ఆదేశాలు వచ్చాయి. ఇదే అదునుగా చూసుకొని వికారాబా జిల్లా పారెస్టు కార్యాలయంలో కొందరు అధికారులు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సరైన కూలీల వివరాలను ఇవ్వకుండా ఫారెస్టు కార్యాలయంలో పని చేసే సిబ్బంది బ్యాంక్ వివరాలు, తమ అనుచరుల వివరాలు ఇచ్చారు. దీంతో బోనస్ డబ్బులు గొట్టిముక్కులకు చెందిన ఇద్దరు వ్యక్తుల అకౌంట్‌లో 7.05 లక్షలు, ఇతర క్లస్టర్‌ల డబ్బులు కూడా నకిలీ కూలీల వ్యక్తుల అకౌంట్‌లో జమ కావడంతో లక్షల రూపాయలు ఫారెస్టు అధికారులు వాటాల పద్దతిన పంచుకున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అందులో ప్రధానంగా ఇద్దరు (రేంజ్ ఆఫీస్) అధికారులతో పాటు ఒక కంప్యూటర్ ఆపరేట్‌లు ప్రధాన పాత్ర ఉన్నట్లు ఆరోపణలున్నాయి.


జిల్లా ఫారెస్టు కార్యాలయం



**అధికారులు అవినీతికి పాల్పడింది వాస్తవమే**
**: విజిలెన్స్ డిఎఫ్ఓ రాజశేఖర్**

వికారాబాద్ జిల్లా ఫారెస్టు కార్యాలయంలో అసలైన కూలీలకు ఇచ్చే తూనీకాకు బోనస్ డబ్బులు ఇతర వ్యక్తులకు బదిలీ చేసి అధికారులు అవినీతికి పాల్పడిన విషయం వాస్తవమే. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 8 క్లస్టర్‌లు ఉండగా కొన్ని క్లస్టర్‌లలో బోనస్ డబ్బులు కూలీలకు కాకుండా ఫారెస్టు అధికారుల సిబ్బందికి, వారి బందువులకు లక్షల రూపాయలు బదిలీలు చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అయితే మొత్తం ఎంత డబ్బు ఇతర వ్యక్తులకు వెళ్లింది, ఎంత అవినీతి జరిగింది, ఇందులో ప్రధాన పాత్ర ఎవరిదనేది పూర్తి విచారణ తరువాత తెలుపడం జరుగుతుంది.

# పేద ప్రజలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 3): నిరుపేద ప్రజలకు అండగా సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సహాయం దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందిన పేదలకు సీఎం రేవంత్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా సహయం అందించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఆయన చెక్కులు అందించారు. కొడంగల్ మండలంలోని బుల్కాపూర్‌కు చెందిన అనిశమ్మ కుటుంబ సభ్యులకు రూ.2,80,000, కొత్తపల్లి మండలం నిడ్జింతకు చెందిన భీంరెడ్డి కుటుంబ సభ్యులకు రూ.1,30,000, కోస్గి పట్టణానికి చెందిన ఇమ్రాన్ బావమరిది షేక్ అబ్దుల్లా కుటుంబ సభ్యులకు రూ.1,15,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి


ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 03)ః నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో బోడ వెంకటయ్య అనారోగ్యంతో మరణించారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న భీంరెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకుల ద్వారా అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులులాలు, లక్ష్మయ్య, నర్సింలు, వెంకటయ్య, రాములు, రాంచెంద్రయ్య, రాములు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే

## కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 3): తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌ను దేశంలోనే నెంబర్ వన్ నగరంగా తీర్చిదిద్ది ఎన్నో ఐటీ కంపెనీలు తీసుకురావడం జరిగిందన్నారు. సమైక్య ఆంధ్ర పాలనలో తెలంగాణ అంటేనే అణచివేతకు గురి చేసే వాళ్లని, అలాంటి సమయంలో కేసీఆర్ తెలంగాణలో ప్రతీ ఒక్కరిని కలుపుకొని బాధ్యత తన భుజాలపై వేసుకొని ఉద్యమాన్ని నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలం చెందిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఏం పనులు చేశారో అవే చేసేందుకు చేత కాకపోతే కొత్తగా ఏం చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు ఎండీ.సలీం, చాంద్‌పాష, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎరన్‌పల్లి శ్రీనివాస్, భీములు, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేయాలి

- జిల్లా టాస్క్ పోర్స్ కమిటీ సమావేశంలో..
- జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా: రఘునాథ స్వామి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,03):జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి.రఘు నాథ స్వామి జిల్లా టాస్క్ పోర్స్ సమావేశంలో అన్నారు. సోమవారం జిల్లా సమన్వయ కమిటీ(టాస్క్ ఫోర్స్) సమావేశం కీసర డివిసన్, మల్కాజిగిరి డివిసన్ ల జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా.ఎన్. నారాయణ రావు, గీత ప్రసాద్,డా.చంద్ర కళ, ప్రోగ్రాం అధికారి ఎంసిఎచ్‌లతో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం కోసం...విద్యా శాఖ,లైన్ డిపార్ట్మెంట్ ల పాత్ర లు వారి భాద్యతలు,అలాగే నిర్మూలన మాత్రల పంపిణీ నిర్వహణపై,అవగాహన అమలు తీరుపై ప్రణాళిక,సమన్వయం,రిపోర్టింగ్ మేకానిజం పై, మాత్రలు పంపిణీ చేసే విధానం లో సవాళ్లు,పరిష్కారం పై డాక్టర్: సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి లతో వివిధ లైన్ డిపార్ట్మెంట్ ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.

# దోమలో ఘనంగా నరసింహ స్వామి కళ్యాణం


హోమంలో పాల్గొన్న రాజిరెడ్డి దంపతులు

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 03)ః పరిగి రోడ్ ఎస్ జీ ఫంక్షన్ హాల్ సమీపంలో ని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం ఆలయంలో ప్రతి సమత్సరం వైశాఖ మాసంలో నిర్వహించే శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైబావంగ జరిగిందని దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి ఊరేగింపు అనంతరం సోమవారం ఉదయం నుండే స్వామి వారికి అభిషేకం హోమం నవగ్రహ గణపతి పూజలు మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణం పలు గ్రామాల సమక్షంలో చూడ ముచ్చటగా జరిగింది. కళ్యాణ గట్టం లో సర్పంచ్ కె.రాజిరెడ్డి దంపతులు స్వామి వారి తరుపున పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు హన్మంతు దంపతులు మాలి గోపాల్ రెడ్డి, శ్రీ వార్ల రాములు, దంపతులు పాల్గొనగా ఈ ఉత్సవ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి.ఎంపీటీసీ అనిత,మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, పలు పార్టీల నాయకులు పెద్ద యెత్తున మహిళ మనులు లు తదితరులు పాల్గొన్నారు. పల్లకి సేవ అనంతరం బోజన కార్యక్రమాలు జరిపి కార్య క్రమ నిర్వహణకు ఎక్కువ ఆర్థిక సహయం చేసిన వారిని శాలువలతొ సన్మానం చేశారు.

# ప్రశాంతంగా పది సప్లమెంటరీ పరీక్షలు


పరీక్షలు రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 03)ః
కుల్కచర్ల మండలంలో పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తొలిరోజు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉమ్మడి కుల్కచర్ల మండలానికి జడ్పిహెచ్ఎస్ బాయ్స్, గర్ల్స్ స్కూలో రెండు సెంటర్లను కేటాయించారు. ఉదయం 9 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు చక్కని వాతావరణంలో పరీక్షలు రాయడానికి అధికారులు ఏర్పాటు చేశారు. రెండు పరీక్ష కేంద్రాలలో 88 మందికి 6గురు విద్యార్థులు గైరాజ్వర్ అయినట్లు మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ తెలిపారు.

## లా గ్రాడ్యుయేట్ చేయుటకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు"లా గ్రాడ్యుయేట్" చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్వేత ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఉన్న ఎస్సీ గ్రాడ్యుయేషన్ అందరికీ శాచురేషన్ పద్ధతిలో లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకొను వారు ఈ నెల 7 నుండి చివరి తేదీ: జూలై 6-2024 వరకు టిఎస్ఈపాస్ వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోగలరని తెలియజేశారు. విద్యార్థులను ఎంపిక చేయు తేదీ: 15-07-2024. ఎంపిక అయినవారికి నెలకు రూ. 3వేలు చొప్పున మూడు సంవత్సరాలు ఇవ్వనున్నట్లు, డిజిటల్ బుక్స్, కంప్యూటర్, ఫర్నిచర్ మరియు లాయర్ డ్రెస్ కోసం రూ.50 వేలు పెంచి ఒకేసారి మంజూరు చేయనున్నట్లు మరియు బార్ కౌన్సిల్ వసూలు చేసే వాస్తవ రేటు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున జోగులాంబ గద్వాల జిల్లాలోని అర్హత గల షెడ్యూల్డ్ కులాలకు చెందిన లా గ్రాడ్యుయేట్లకు "అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్" లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కరాటేలో చిన్నారుల ప్రతిభ అభినందనీయం

- చిన్నారులకు బ్లాక్ బెల్ట్ అందజేసిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణ
- మహబూబ్‌నగర్‌లోని %=ఖ% కరాటే %డ% స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏడాదిపాటు శిక్షణ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఆత్మరక్షణ కోసం ఉపయోగించే కరాటే శిక్షణ పూర్తి చేసుకొని చిన్నారులు బ్లాక్ బెల్ట్ సాధించడం అభినందనీయం అన్నారు బీజేపీ జాతీయఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ లోని ఆర్ కె కరాటే స్పోర్ట్స్ అకాడమీ సంస్థ డైరెక్టర్ క్. రవి కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులు, వారి కుటుంబ సభ్యులు అరుణను కలిశారు. ఈ సందర్భంగా ఆమె కరాటేలో ఏడాది కాలంపాటు శిక్షణ పూర్తి చేసుకొని బ్లాక్ బెల్ట్ సాధించిన చిన్నారులను సన్మానించిన బ్లాక్ బెల్ట్ అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు చిన్నారులు ఇలాంటి ఆత్మరక్షణ విద్య కరాటేలో ప్రావీణ్యం సాధించడం గర్వకారణం అన్నారు. మీరంతా భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులనలను, శిక్షణ ఇచ్చిన వారిని అభినందించారు.

# కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

- ఉదయం8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు
- ఆ తర్వాత 8:30 గంటలకు ఈవీఎంలో నమోదైన ఓట్ల కౌంటింగ్ - కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్
- నాగర్‌కర్నూల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రమైన నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాటును పరిశీలించారు. సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, మాట్లాడుతూ, పార్లమెంటు నియోజకవర్గంలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు, అల్లంపూర్, కల్వకుర్తి, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్ ను సందర్శించారు. ఆయా కౌంటింగ్ హాళ్లలో టేబుళ్లు, బారికేడ్లు, సిసి కెమెరాలు, స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా అన్నివిధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నియోజకవర్గ వివరాలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవుతుందని, ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం ల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్రతి రౌండ్‌కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యథాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన వారికి పాసులు అందించాలని, పాసు కలిగి ఉన్న వారినే కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించాలని సూచించారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా తుది ఏర్పాట్లను సరిచేసుకోవాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని హితవు పలికారు. ఎలాంటి అప్రశ్రుతులు తావు లేకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, అవసరమైన పోలీస్ బందోబస్తు అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

### - వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్



**చారకొండ మేజర్ న్యూస్ :** రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఎస్సై రాజశేఖర్ తో కలిసి వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ ఫర్టిలైజర్ దుకాణాల్లో పత్తి విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని అన్నారు. రైతులకు ఎంఆర్పి ధరలకు విత్తనాలు ఇవ్వాలని వారు సూచించారు. అదేవిధంగా ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ ఎస్సై రాజశేఖర్ లు హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతుల సంతకాలు బిల్లుపై తీసుకుని కచ్చితంగా రసీదు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్లు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


**డాక్యుమెంట్ పోయింది**

నేను అనగా రాత్లావత్ రవి తండ్రి పేరు గణేష్, పెద్దతండా, బూరుగుపల్లి గ్రామం నుండి జడ్చర్లకు తేదీ: 30/05/2024 రోజున బైకుపై వస్తుంటే జడ్చర్ల బస్టాండు ప్రాంతంలో నా ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్ పత్రాలు ఎక్కడో పడిపోయాయి. ఒకవేళ ఎవరికైనా దొరికితే ఫోన్ నంబరు 9966370133 కు ఫోన్ చేసి తెలపగలరు. లేదా నా అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

ఇట్లు, **రాత్లావత్ రవి**, తండ్రి గణేష్,
నివాసం : పెద్దతండా, గ్రామం : బూరుగుపల్లి
మండలం : జడ్చర్ల, జిల్లా : మహబూబ్ నగర్


## బసవయ్యపల్లిలో బోనాల పండుగ వేడుకలు ఆలయంలోని ప్రత్యేక పూజలు హెూమాలు





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని బసవయ్య పల్లి గ్రామంలో బోనాల పండుగ వేడుకల సందర్భంగా నేడు సోమవారం ఆలయంలోని విగ్రహాలకు గ్రామ ప్రజలు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయం ఆవరణలో హెూమము కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లంగా దీవించాలి అంటూ అమ్మవారికి ప్రతి ఒక్కరు పూజలు. నిర్వహిస్తున్నారు అదేవిధంగా నేడు మంగళవారం రోజు బోనాల ఊరేగింపు బోనాల పండుగ ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్క మహిళ బోనాలు తీసుకొని వస్తారని గ్రామ ప్రజలు పెద్దలు తెలుపుతున్నారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున బోనాల పండుగ వేడుకలను జరుపుకుంటామని గ్రామ ప్రజల స్థానికులు తెలిపారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పేదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456